శ్రీ నాగానంద చిద్విలాస శతక సంపుటి
శ్రీ వేదాంతకీర్తనలున్ను, కందార్థములున్ను

1564
10,329

వేదాంత గ్రంథములు

శ్రీరస్తు.

సకలముముక్షు జనానందకరంబుగా

శ్రీపాలుకేర్ణ బ్రహ్మానందయోగి శిష్యుండగు

శ్రీదేవన నాగనందస్వామి

ప్రణీతంబైన

శ్రీ నాగానందచిద్విలాసశతకమున్నూ

శ్రీ వేదాంతకీర్తనలున్నూ

శ్రీ వేదాంతకందార్థములున్నూ

శ్రీమద్గురుగురుండైన

అన్నావధూతస్వాములవారు జెప్పబడిన

జ్ఞానాష్టకములున్నూ

మద్గురుండైన

శ్రీపాలుకేర్ణ బ్రహ్మానందయోగిచే రచియింపంబడిన

వేదాంతానుభవకృతులున్నూ

యీగ్రంథమునందు వ్రాయబడి

మ॥ రా॥ రా॥ శ్రీ॥ కొమ్మూరిపుల్లయ్యగారి

స్వకీయ


శ్రీకన్యకాపరమేశ్వరీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపింపబడియె.

బాపట్ల.

దీని వెల రు 0—4—0.

1914.



హరి - ఓం.

నాగానందశతకము.

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్యులగు శ్రీమద్ద్వైహా ద్వైశిష్ట సిద్ధాంత నిర్ధారణులగు పరమభూమానంద అన్నావధూత సద్గురుస్వాములవారి పాదారవింద మకరందపిపన్మత్త మనోభృంగుండగు హులుసేక్‌దాసు పదపంకజ చంచరీకుండగు దేవాంగ నాగనందంబను యోగీంద్రునిచే రచియింపబడిన—

ముముక్షుక మోక్ష కందపద్య శతకము.

శ్రీకరినుతగణనాథుని । ప్రకటముగ సన్నుతింతు భావములోనన్ । శ్రీగురు హులుశేక్‌దాసులకృప । సాగరమిదె నాగనంద సత్యానంద॥ ౧

శ్రీరాజేశ్వరికృపచే । కారణగురుఅన్నయాఖ్య కరుణోక్తములన్ । ధారుణిలోసద్ఘనులవి । చారించరె ॥నాగనంద॥ ౨

గురువే బ్రహ్మంబనదగు । గురువిష్ణుమహేశ్వరుండె గురుపుత్రిలకున్ । మరిమరిచెప్పనుతగదిక । శరణంబే ॥నాగనంద॥ ౩

సత్సంగమెశుభకరమగు । సత్సంగమెశాంతహృదయ సన్నుతలీలన్ । సత్సంగమె నిశ్చలమగు । సత్సంగమె ॥నాగనంద॥ ౪

టక్కుజగంబునమాయకు । చిక్కులబడబోకదృష్టి చలనములేకన్ । నిక్కమని గురునినమ్మితె । చక్కపడున్ ॥నాగనంద॥ ౫

బయలును బయలున గలుపక । లయమొందెడి కీలుదెలసి లావణ్యముగా । క్రియదెలసిన యోగులకును । జయమారా॥నాగనంద॥

నీలతోయదమధ్యంబున । బాలనుచేకూడుకున్న ఫలమేయిచ్చున్ । మేలగు పరమానందము । చాలుగవిను ॥నాగనంద॥

గంగా యమునల మధ్యను । శృంగారంబైన రంగు జూచెటివాడు।
ప్పొంగుచు లింగమునంటుచు నె । దుత్సంగంబిడు ॥నాగనంద॥ ౮

జ్ఞానము ధ్యానము జేసిన । మానవులకుముక్తిగలదు మహిలోపలనే ।
జ్ఞానముధ్యానము జేయక । జ్ఞానౌనా ॥నాగనంద॥ ౯

భేదాభేదము లెంచక । వేదాంతరహస్యమెల్ల యెరిగి తెలివిచే । మో
దంబుబొందిగురుకృప । సాదముగను ॥నాగనంద॥ ౧౦

నాదునిబిందునుగూర్చక । వాదంబులుమానిముక్తి వనితతో నెప్పు
డుగ్ । మోదముజెందేవారికి । సుకసాధనమే ॥నాగనంద॥ ౧౧

గురువుల నిందలు జేసిన । నరునికినరకంబుగలదు నానావిధముల్ ।
గురిలోగురినిలిపినహరి । సరసుడవే ॥నాగనంద॥ ౧౨

నేటగుకాటుకపక్షుల । వాటము దెలిసున్నవాడె వరయోగిధరన్ ।
దీటుగత్రికూటముఘన । చాటెదిక ॥నాగనంద॥ ౧౩

జంటస్వరంబులువ్రాయుచు । వెంటనెపవనంబుగూర్చి వేడుకతోడన్ ।
కంటికిమింటికిరెంటికి । జంటించరు ॥నాగనంద॥ ౧౪

లీలానందముజెందుచు । ఫాలములోజేరిముక్తి పదము నెరిగినన్ ।
మేలగుపరమానందము । చాలుగవిను ॥నాగనంద॥ ౧౫

తొమ్మిదితోరప్రిలకొంపను । సమ్మతిగానమ్మితుదకు చావునుగనరే ।
కుమ్మరికుండలరీతిన । సమ్మతివిడు ॥నాగనంద॥ ౧౬

జగములభ్రాంతులు వదలక । భగవంతుని దెలియలేరు పామరజన
ముల్ । జగములమించినబ్రహ్మ । సగుణంబిడు ॥నాగనంద॥ ౧౭

కాంతలమేనులుజూచుక । భ్రాంతులుబొందెదరుమిగుల పామరజన
ముల్ ।గొంతులుగోసుకచచ్చిరి । శాంతముగను ॥నాగనంద॥ ౧౮

జాతులుమెంచేటయ్యాల । నీతులకేముక్తిలేదు నిజముగవినరా । పా
తకిపరహరిగురిగన । చాతౌనా ॥నాగనంద॥ ౧౯

సుకులోగాగురిలో । పాపలపైనున్నబ్రహ్మ పదవిని గనినన్ ।
...యులేకను । శాపంబిడు ॥నాగనంద॥ ౨౦

ఇంతటగలదనిబ్రహ్మము । సంతట లేదన్నవారు ఆర్యులగుదురా ।
యింతటఅంతటబ్రహ్మము । సంతటగను ॥నాగనంద॥ ౨౧
నిండిగభ్యామధ్యంబున । నిండినపరిపూర్ణ మెఱిగినిర్గుణధనమై । యుం
డినగురుభక్తులగన । చను వేలర ॥నాగనంద॥ ౨౨
గురువుల నెరుగనికుక్కల । మరుగున జీర్ణోద్ధురన్న మహిలో జనముల్ ।
గురువుల నెరిగెటిమరుగున । నరముడవౌ ॥నాగనంద॥ ౨౩
మేరునశిఖరము నెక్కిన । మేరువలోరంగులన్ని మెరుపై మెరశేగా ।
మేరువదాటినఖర్మము । చేరదురా ॥నాగనంద॥ ౨౪
ఎన్ని విధంబులజూచిన । వన్నుగ వేదాంతముండె వల్కెనుశృతులున్ ।
కంటికికళలో వెలుగున । ప్రసన్నంబౌ ॥నాగనంద॥ ౨౫
కంటికి లో వెలిబ్రహ్మము । నంటిన శివయోగిగాక వేరేయానా ।
కంటికిమింటికినూత్రము । జంటించర ॥నాగనంద॥ ౨౬
మూలము లేనిది బ్రహ్మము । పోలికె లేగాని దీని పొడుగెంతో నో ।
యాలా వేరేచింతలు । చాలురయిక ॥నాగనంద॥ ౨౭
వన్నెలున్నె దునుదాటని । చిన్నెలుజనువంగనేల శివుడగుపడునా ।
వెన్నెల వెలుగున శ్రీహరి । ప్రసన్నముగను ॥నాగనంద॥ ౨౮
దీపంబులెన్నిగలిగిన । దీపంబొకటైనబ్రహ్మ ధీరుడెరుగునే । ఆపో
జ్యోతిని నేనని । శాపంబిడు ॥నాగనంద॥ ౨౯
చంచలమతు డేమెరుగును । వంచనగుణ మేమిలేని వాడేయెరుగున్ ।
మించినగురుమూర్తినిగని । సంచితమిడు ॥నాగనంద॥ ౩౦
అయ్యల సేవలు జెయ్యని । కొయ్యలకిజిగురుతుపడదుగుణహీనమగున్ ।
అయ్యల సేవలు జేయక । చయ్యనరా ॥నాగనంద॥ ౩౧
గారడిమహిమలుదూరని । నేరక వేదంబుజదివి నెరిగితెగాదా । గా
రడిఖర్మలపొందుల । జేరకురా ॥నాగనంద॥ ౩౨
దాసరి వేషము వేసిన । మోసము లేగానిముక్తి మొరిగినగలదా । వా
సునిగూడినముక్తి । శాసనమిది ॥నాగనంద॥ ౩౩

..ంద॥

ఏదారినెరుగనెధవలు । సాధారణముగను గురుని సరిసరిగా బహు ।
వాదాలుజేయుమూర్ఖుడు । సాదెల్లా ॥నాగనంద॥ ౩౪

ఎందుకుయీసంసారము । లెందుకుమాయావిచార మెందుకుదుఃఖం ।
బెందుకుసంకల్పములిడ । సంధించర ॥నాగనంద॥ ౩౫

రాతికిపూజలుజేసిన । మాయకులకుతిరిగిమళ్లి మాన్యుడేనా । గా
యకిమరిమరిపూజలు । సేయకురా ॥నాగనంద॥ ౩౬

కుండలిబిందునిగూర్చక । ముండలనేకూడుకున్న మోక్షముగలదా ।
రండలమారణమేథున । ఖాండాలా ॥నాగనంద॥ ౩౭

కొండలుయేఱులుదాటుక । దండిగపరిపూర్ణబయలు దరిజేరుకొనే ।
గండములేమియులేక । ప్రచండంబా ॥నాగనంద॥ ౩౮

లోకములేనిదిచదివే । పాకముగుర్తెరుగునీవు పరిపూర్ణుండై । యేకం
బ్రహ్మంబెరుగని । సాకారంవు ॥నాగనంద॥ ౩౯

మంత్రంబేదోకనవలె । తంత్రములేనట్టి గురుని దరిజేరుకొనిన ।
సంత్రముయంత్రముగూడుక । జంత్రించెదు ॥నాగనంద॥ ౪౦

భావాభావముదెలసిన । కేవలపరిపూర్ణులందు గురుసేవకుడై । భావా
తీతములోనే । సహవాసము ॥నాగనంద॥ ౪౧

మేలైనత్రికూటంబున । చాటేమియులేనిపరవి సత్యగకనిన । దీటే
మిలేకయుండును । జాటరనిక ॥నాగనంద॥ ౪౨

అంగములోలింగంబును । సంగముసేసేటివాడు । సద్గురుమూర్తై ।
అంగములింగము దెలియని । దుస్సంగివిడు ॥నాగనంద॥ ౪౩

నాలుగువాక్యములెరుగని । బాలలుపశుబాలలైరి పరిపరివిధముల్ ।
నాలుగువాక్యముదెలసిన । చాలునురా ॥నాగనంద॥ ౪౪

యుగములుజగములుమించిన । భగవంతునిదెలియువాడె బ్రహ్మజ్ఞా
నా । యుగజగమించినవారికి । జగమేదిర ॥నాగనంద॥ ౪౫

కళలోగన్నది । మెతిలో నేగన్నవాడు యీశుడుసుమ్మా ।
మేల్కొని । చలిదీరెనె ॥నాగనంద॥ ౪౬

వేదంబులు జదువుటచే । మోక్షంబును బొందలేరు ముదమున వినుమా । వాదంబులు డుగగురుఘన । సాధకుడే ॥నాగనంద॥ ౪౭

చక్కని గురుపాదంబులు । నిక్కముగ నెరుగనట్టి వాడే నిజగురుడబ్బా । మక్కువలన్నియు విడగురి । చక్కపడును ॥నాగనంద॥ ౪౮

గురువుల నెరుగనిపశువులు । నరకమునకు బోతురంటి నయముగ వినుమా । గురుదేవన్న గనేయనుకు । సరిలేదుర ॥నాగనంద॥ ౪౯

వింతలునింతలు గాదే । చింతలచే గానిశివుని దెలియగరాదే । చింతలు బుట్టిన చోటను । గురుసంగతిగను ॥నాగనంద॥ ౫౦

ఎంతటివారికినైనా । కాంతల నేజూచి జగము కళవళించుండుర । కాంతను గురిలో వెల్గున । శాంతముగను ॥నాగనంద॥ ౫౧

మాధవరాయుని పదములు । సాధనచేగన్నవాడు సుగుణుండౌనే । వేదన లేమియు లేకను । కనుసాధకమే ॥నాగనంద॥ ౫౨

జాతులు మెక్కువయని మెడి । ఘాతకుల నునమ్మరాదు కసరా యయ్యా । నీతులు నీమములుండుట । జాతకమది ॥నాగనంద॥ ౫౩

సుందరమైనటి పామును । వందనమున సాకుచున్న వడిచెడ పీకుర । మందమదగజము నరులకు । జందుకురా ॥నాగనంద॥ ౫౪

పెద్దలదూషణ జేసిన । బద్ధులయమధర్మరాజు బాధించునయా । మొద్దులమారణమేమన । సందిడవకు ॥నాగనంద॥ ౫౫

బ్రతుకులు నిత్యంబనుకొని । యతులితముగ భ్రమతురంత యల్పజనంబుల్ । బ్రతుకులుస్థిరమని నమ్మకు । సతమానా ॥నాగనంద॥ ౫౬

కోటికి ధనములు కూడిన । కూటికి కొరవౌనుగాని కుడువగలేరు । కాటికి పొయ్యేవేళను । కోటొచ్చున ॥నాగనంద॥ ౫౭

ఎక్కడి పుత్రులు బంధువు । లెక్కడి సతి సోదరంబు లెవరికి వారే । దొక్కబడి పోవు వేళకు । చక్కపడదు ॥నాగనంద॥ ౫౮

జన్మము లెత్తుట కష్టము । జన్మము లేలేని గురుని జేరి తెగాడా । ని యలింగము జూపునుగని । జన్మంబిడు ॥నాగనంద॥

తెలివైనజన్మమెత్తుక । తెలివినిబోగొట్టిరనుచు తెలివేమారో ।
తెలివన్యదాత్మగలచిన । చలితీరుర ॥నాగనంద॥ ౬౦

ఇడాపింగళినాడుల । రేచకమునగట్టిమనను రెయిబవలొకటై । జూ
డరనిర్గుణబ్రహ్మరు । గనువాకిదిరా ॥నాగనంద॥ ౬౧

మనసేయిందిర్యవృత్తుల । మనసేతకాశమనుచు మహిబలుకు శ్రు
తుల్ । మనసేశివుడనివేడిన । జనకపతిర ॥నాగనంద॥ ౬౨

సందెనుదెలుసుకనుండిన । సందేహముబాయకున్న వందగువదునా ।
నందటుకొండలపైగా । సంధించర ॥నాగనంద॥ ౬౩

కపటంబుబోవకుండిన । తపమెట్లాసిద్ధిగల్గు తపనులకైనన్ । వృపచా
రంబునసిద్ధిక । జపమొందును ॥నాగనంద॥ ౬౪

అండముపిండముదెలియని । బండలకేటుముక్తిగలుగు బహుశోడబడి
నన్ । వడికొండలుదాటినముక్తికి । సందేహము॥నాగనంద॥ ౬౫

పట్టెదికనువనితలచుక । దిట్టముగానమ్మియున్న ధీరులుధరలో । బ
ట్టబయలాత్మగలచిన । చట్టారా ॥నాగనంద॥ ౬౬

బయలనగాకదలనిదే । బయలనగాముక్తిపదవిపరదేశులకున్ । బయ
లనగామూలాధారము । జయమదెరా ॥నాగనంద॥ ౬౭

ఎక్కడజూచినబయలే । చక్కనిదనిభ్రమతురంత సాధుజనంబుల్ ।
మక్కువనొందుముబయలున । చక్కపరచు ॥నాగనంద॥ ౬౮

బయలులేపోక చోటను । బయలేలేదన్నవాడు పామరుడన్నా ।
బయలేబయలేకన్నను । జయమారా ॥నాగనంద॥ ౬౯

బయలేపొందుకొనుచో । బయలేకనుగొన్నవాడు పరయోగన్నా ।
బయలులో వెలిబయలే । జయపదమురా ॥నాగనంద॥ ౭౦

బయలేనమ్మకమైనది । బయలునబొజ్యోతివాడు పరశివుడన్నా ।
బయలేపొందనిభయములలో । జయమందర ॥నాగనంద॥ ౭౧

బయలేమూలము లేనిది । బయలునపరుగెత్తువాడు పరమహరుడన్నా ।
నేతల్లియుదండ్రియు । జయమొందర ॥నాగనంద॥ ౭౨

బయలోబయలోబయలో । బయలునమొగలేనివాఁడు పాపొసన్నా।
బయలే పారములేనిది । జయమొందిర ॥నాగనంద॥ ౨౩
కన్నదిపిన్నదిబయలే । తిన్నదిమిగిపోవువాఁడు తిన్నది బయలే । ము
న్నదిమనసరిబయలే । జానవురా ॥నాగనంద॥ ౨౪
బయలంతాకనలేరే । బయలనికనలేనివాఁడు పానుగుడన్నా । బయ
లే మోక్షలినౌనా । జయపదమిది ॥నాగనంద॥ ౨౫
బయలేయంతముశాయను । బయలెరుగనివాఁడు మిగుల పంతములాం
డుగ । బయలనుపొందనుదరమా । జయమొందిర ॥నాగనంద॥
బయలేహరిహరబ్రహ్మలు । బైలునపూజించురంత పరమార్థముగా।
బైలుకువాకిలియేదో । జయమూరా ॥నాగనంద॥ ౨౭
గురుపాదంబులుయెరుగని । నరపశువుల కెట్లుముక్తి నయముగ దొరు
కుగ । గురుపాదముకేదొక్కటి । సరిరాదుర ॥నాగనంద॥ ౨౮
వన్నియులేనటిపందుల । పన్నిటనుముంచగాను పరిమళమెరుగా ।
జ్ఞానంబెరుగనివాఁడొక । సన్యాసా ॥నాగనంద॥ ౨౯
ఆకులుమేసెటిమేకల । జోకనుముక్తులెట్లు పొందగవచ్చుగ । యీ
కెలుదీసినకోడికి । చాకలుపిడె ॥నాగనంద॥ ౩౦
చెప్పులునమలేకుక్కలు । చప్పనమరిచెరుకుసార చవియేమెరుగుగ।
తప్పుడువాడికిముక్తులు । చప్పనరా ॥నాగనంద॥ ౩౧
కాటికిబోవకముందే । బూటకములబోకగురుని బోధనుగనరా । మే
లైనముక్తికన్నకు । సాధించిర ॥నాగనంద॥ ౩౨
పంచాక్షరిపూరించిన । చంచలగుణమంతదొలగిశాంతముగలుగుగ।
వంచనలేకనుగురుగని । సంచితమిడు ॥నాగనంద॥ ౩౩
దేహము స్థిరమని నమ్మకు । మోహములోజెందబోకు మోసములో
చ్చుగ । దాహముదీర్చెటిగురువుల।సహాయమె ॥నాగనంద॥ ౩౪
కలిమియునిత్యములేదుర । ఫలమిచ్చెటిగురునివద్ద భావముగనగా
జలవత్రిజలమురీతిని । చలిదీరుర ॥నాగనంద॥

గురుమంత్రింబునువలచిన । హారిలో నేజేసువాడు అన్యుడుగాడే ।
గురుమంత్రింబును విడుచుట । సరిగాదుర ॥నాగనంద॥ ౮౬
లింగము చేకొనగని నర । సంగము లేచేయువాడు సరసుడుగాడే ।
రంగుగవిద్యుక్తముగను । సంగముగను ॥నాగనంద॥ ౮౭
ఆకాశమందుజూచిన । యాకాశవుగాని యితరమేమియుగాదుర ।
యాకాశయ తెరంగిని । నాకారిడు ॥నాగనంద॥ ౮౮
ఉపవాసంబులు జేసిన । అపచారముబోకగాని యుపచారానా ।
వుపవాసమూర్ధకుండలి । జపసంగది ॥నాగనంద॥ ౮౯
దేహము దేవాలయమని । సోహమనేలింగడనుచు శ్రుతులనుబలికెర ।
మోహము చేగురులరగని । సాహసమిది ॥నాగనంద॥ ౯౦
తంత్రము చేగురుజక్కడు । యంత్రము లేనట్టిగురుడు యెందుకుజక్కర
తంత్రముసుషుమ్నగొందది । జంత్రింబిడు ॥నాగనంద॥ ౯౧
గురుపాదంబులునెరుగని । నరునకునికనరకమంటి నమ్మకవినుమా ।
గురుపాదంబులునెరిగిన । సరసము గను ॥నాగనంద॥ ౯౨
గురువే బ్రహ్మనివేడిన । పరలోకము జేసువాడు పసివాడైనర ।
హరుడేయన్నవఘూత । విచారంబెది ॥నాగనంద॥ ౯౩
దాసానిదాసు లేలిన । వాసునికనుగొన్నవాడె వసుధలో పెద్దా ।
దాసవహుసేర దాసులగురు । శాసనమిది ॥నాగనంద॥ ౯౪
దేవాంగవంశకులజుడు । దేవనవీరయ్యాపుత్రి దేవరపుత్రి ।
దేవాయిశ్వరికృపఘున । సేవకుడే ॥నాగనంద॥ ౯౫
పెద్దలజూచినక్షణమున । పెద్దలసేవించువాడు బ్రహ్మజ్ఞనో ।
పెద్దలనటుదూషించిన । సద్ధర్మము ॥నాగనంద॥ ౯౬
సాంబశివాయనిపలుకుచు । శాంభవిచేవరములంది శతపద్యంబుల్ ।
డంబము లేకనుదెలిపితి । సంబరమున ॥నాగనంద॥ ౯౭
పొట్టకిచదువులుచదివిన । బూటకమేగాని గురునిబోధకుసాటె ।
...గోమకుతొండము । సాటెకరికి ॥నాగనంద॥ ౯౮

చదువులు శాస్త్రంబులుభువి । ముదమునవిన్నాలునేను మొదటికిదెలి
యఁగ । పదపడివద్గురుకృపగని । సదమలముగ ॥నాగనంద॥ ౯౯
ఆకలికన్నముబెట్టని । కాకులకేటుముక్తిగలుగు కలియుగమందుఁ ।
చాకలివాస్త్రైపుట్టని । చాకింతుర ॥నాగనంద॥ ౧౦౦
వక్కడెలోకరక్షకుడు । నొక్కడెదిక్కు చరాచరంబులఁ ।
నొక్కడెయేకలింగప్రభు । చక్కనగను ॥నాగనంద॥ ౧౦౧
దిమ్మరిగుణములు వదలిన । కమ్మరివాస్త్రైనముక్తి గలయుటనిజమే।
నిష్కృతి నిర్గుణధనఘన । సమ్మతిరా ॥నాగనంద॥ ౧౦౨
ఇరువైనాలుగుమించిన । పరతత్వంబొకటెముక్తి పరమగురులకుఁ ।
పరిపరివిధముల గురిగన । సరిగాదుర ॥నాగనంద॥ ౧౦౩
ముక్కులబట్టుక కొందరు । చిక్కులబడిలేవలేక జివ్వుకుచునుందుర్ ।
ముక్కున బుసగట్టినగురి । చక్కనమును ॥నాగనంద॥ ౧౦౪
నాళము నడినాళంబున । మేళముచేయున్నవాడు మేటగునన్నా ।
నాళము తాళము దెలసుక । జాలిమువ్వుర ॥నాగనంద॥ ౧౦౫
అంత్యములేనిది బ్రహ్మము । శాంతముచేగిన్నవాడు జ్ఞానోన్నన్నా ।
శాంతమువదలకబ్రహ్మను । గనుశాంతుడవే ॥నాగనంద॥ ౧౦౬
రావూరిపేటపురమున । దేవనవీరయ్యపుత్రి దేవరపుత్రి ।
దేవాయిూశ్వరికృపఘన । సేవకుడే ॥నాగనంద॥ ౧౦౭
అరయగనీనూటెనిమిది । వరపద్యంబులనుగూర్చి వసుధలోనేనుఁ ।
గురునాద హులేశ దాసున । కర్పించితి ॥నాగనంద॥ ౧౦౮

నాగనందశతకం సంపూర్ణము.

ఇది శ్రీమత్ పరమహంస పరివ్రాజికాచార్యవర్యులగు శ్రీమతేబృహద్వాశిష్ఠ సిద్ధాంత
నిర్ధారణులైన శ్రీమత్పరమభూమానంద అన్నావధూతస్వాములవారి పాదార
విందమకరంద పిపాసమత్త మనోభృంగుండును శ్రీహులేశ దాసుల
వారి పాదారవింద మకరంద పిపాసమత్త మనోల్లాసచిన్మయా
నంద భరితుండునుఅగు శ్రీనాగానందస్వామి ప్రణీతం
బయిన శ్రీనాగానంద చిద్విలాస శతకము
సంపూర్ణము.

హరి-ఓం.

శ్రీగురుభ్యోనమః—శ్రీపరమగురుభ్యోనమః॥

శ్రీలక్ష్మీనారాయణాయనమః॥

శ్రీపరమగురువులగు అన్నావధూతస్వాములవారు

జెప్పబడిన జ్ఞానాష్టకములు.

అకారం ఉకారం మకారం తృతీయం త్రయావస్తలోకత్రయం । పంచభూతం సమస్తం నవాచార్థమిథ్యస్వరూపం పరఃబ్రహ్మాల త్మార్థమేకం ॥శివోహం శివోహం॥ ౧

దినంనైవమెనైవమెరాత్రి। సంధ్యానకాలం। నస్తానం। నమంత్రం। న హూమం।నదామేకమాధ్యాంత నూన్యం।బనంతం।పర॥ ౨

నమేచక్షుజింహ్వాత్వచఘ్రాణకర్ణా । నవాక్పాణిపాదా। నమేపాయు పస్థా । నమేప్రాణపంచా । నమేస్థూలసూక్ష్మం । పరః॥ 3

నగోత్రింనశీలం । నమోజాతిభేదా । నమాతాపితావానమె । శ త్రుమిత్రనచాదిర్నమధ్యం । నశాంతం । నరూపం । పరః॥ ౪

నరుద్రానవిష్ణుర్నమేవాణినాథా । నచాత్మ పరాత్మ । నజీవో । న యీశా । నమేసద్గురూశిష్యదేవో । నభక్తి ॥ పరః॥ ౫

నచాహం । నచిత్తం । నమేబుద్ధిరూపం । నమేమానసనైవాతా పత్రియాణాం । నిరస్థాదిసర్వం । నిరాభాసతూర్యం । పరః॥ ౬

నచాస్తిర్నభాతీర్నచానందమాహం । ననాస్థిర్ననామం । నమేధ ర్మఖర్మ । నసోపాదిసత్యం । ససత్యం నదేహం । పరః॥ ౭

పరఃబ్రహ్మమేకం । పరంజ్యోతితత్వం । నవాచార్థభావం । మిదం । సర్వమాయామయం । దృశ్యజాలం । పర॥ ౮

శ్లో॥ అన్నయార్యకృతంస్తోత్రం । శివజ్ఞానాష్టకంసదా ।

యఃపఠేత్ భక్తిసంయుక్తో । సయాతి పరమాంగతి॥

శ్లో॥ అఖండభూమండలసాదుమండనా । బృహద్వాశిష్టాన్మయ చిం టికిచ.. దుచంద్రమాం । విద్యానిధితత్వసుభూషణోజ్వలా । అన్నావ ధూత ఆత్మవిదాః శిఖామణి॥

కం॥ అన్నావధూత గురుడని । పన్నుగ వేదాంతశాస్త్ర పటిమలిన ర్తన । విన్నని వాదిభుజగములు । లన్నా మస్తకము లొంచె యాశ్చర్యమెకదా॥

శ్రీపరమగురువులగు అన్నావధూతస్వాములవారు జెప్పిన అఖండబోధానంద కృతి॥

మధ్యమావతి—అటతాళం॥

పల్లవి॥ ఎన్నివుపదేశములూ। యేగణించెదనో । అనుపల్లవి॥ అన్నిటికిమూలమై । యాత్మనేనై యుండీ ॥ఎన్ని॥ చరణములు॥ అన్నిదేశములందు । అన్నికాలములందు । అమలమైనేను । అన్నిటిని వెలుగుచునూ । అన్నియునునేగాక । అన్నిటికిసాక్షినై । ఆబ్రహ్మ నేనేనూ ॥ఎన్ని॥ హరిహరబ్రహ్మాది । అణువులందు నేనే । నరతిగాది జంతువులలో నేనే । ధరమృగాదియాగె । తతులలోపలనేనె । బాయకపరిపూర్ణ । బ్రహ్మనేనేనూ ॥ఎన్ని॥ నాయందె గలుగుచును । నాయందెనిలుచుచును । నాయందెలయమొందు । నఖిలవిశ్వంబూ। యేయందుఅంటకను । నిర్వికారుడనైన । బాయకపరిపూర్ణ । బ్రహ్మనేనేనూ॥ఎన్ని॥ మంత్రింబులెనైన మరియుచిదూప్రుచే। మంత్రార్థమెల్లను । మరిచిన్మయంబూ । మంత్రిఫలమానంద । మరిసచ్చిదానంద । మంత్రిమేనేనౌదూ । మరిసాధువులకూ ॥ఎన్ని॥ అన్నిమతములలోనె । అన్నిరూపములైన । పన్నుగావేదాంతపరమాత్మనై । అన్నావధూతనై ॥ అణచివిజయంబునై । యున్నట్టివాడనే । నొక్కడనెకాదా ॥ఎన్నివుపదేశములు యేగణించెదనో । అన్నిటికిమూలమయి । యాత్మనేనై యుండి॥

శ్రీఅన్నావధూతస్వాములవారి ప్రణీతంబైన జ్ఞానాష్టకములున్నూ కృతిన్ని సమాప్తః॥

మద్గురువరు శ్రీహాసేటదాసు ప్రణీతంబైన సచ్చిదానంద కృతులు॥

హిందుస్తాని భైరవిరాగం—అటతాళం॥

గురుచరణసరసిజముల । గురినిల్పరా । మరుపుయెరుకలేని స్థలము । మహిమగాంచరా ॥గురు॥ పరిపూర్ణబోధపైలె । భావమందరా । అరయుభావ । భావములకానందమాదెరా ॥గురు॥ సర్వశాస్త్రే । తమో । మోక్షయని । స్మృతులుబల్కగా । నిర్వికల్పమూనజెందు। నీవుబాలకా ॥గురు॥ రక్తశ్వేతనీలపీత కృష్ణవర్ణమై। ముక్తికాంతదాటియూపల । మురయుచుండరా ॥గురు॥ కలదులేదను చుబలుక। నలనిగాదురా । శులభముగురుకరుణచేత। జూడనీవెరా॥ గురు॥ గురుదెాసన్నగళయనుడాని । స్మరణజేయరా । ధరను అన్నావఘాంతగురుని। మరుగుజేరరా ॥గురు॥ ధరనుగేహాళి । పురనివాసుడత డెయానరా । వరహాసేటదాసుడై । వర్ధిల్లుచుండరా॥ గురుచరణ సరసిజముల । గురినిలపరా॥

కాంభోదిరాగం—అటతాళం.

పల్లవి॥ గంగాయమునాల్గూడీ । ఘనమైనాసరస్వతీ॥ అనుపల్లవి॥ పొంగూచుప్రవహించే । పోడీమచ్చటరా॥ ॥గంగా॥ చరణములు॥ అంగజారిబ్రహ్మవిష్ణూ । నంటియుండేవచ్చటా । చంగల్వ కోనలోపల । రంగులయ్యేదచ్చటా । సంగమైయ్యానదులుమూడు। ...నసనుండేదచ్చటా । లింగాగ్రము । భంగమైయ్యా । లీనమయ్యేదచ్చటా ॥గంగా॥ నాదుబిందుకళలపైగా । నాత్మ వెలిగేదచ్చటా । ...దముడిగి యింద్రియములు । పీచమణచేదచ్చటా । నాదముడిగి ...న్నదెలసీ । మోదమందేదచ్చటా । సాధుజనులూ దృష్టినిలపే । ...లోకామచ్చటా ॥గంగా॥ చిత్తజూనిపరిమార్చి । చిత్తుబాసేద ... । సత్తుదెలసినమరసంబు।సాధించేదచ్చటా । వాత్రిలేకనెలు ...దే । ఓంకారమచ్చటా । హత్తుకోనిహంసలెపుడూ యాడు ...టకప... చ్చటా ॥గంగా॥ సూర్యచంద్రులుఅంటరాని । వేల్పులుండే ...ఇగ శ్లో ఆత్మ

దచ్చటా । సాంద్రమైనధూమ్రమంటల । సోపానమచ్చటా । యిం
ద్రనీలామధ్యమెరసే । నిస్వర్ణరేఖామచ్చటా । భద్రమైనాసనవినంటి
న । భావతీతా[illegible] ॥ నిలచియై లువాసనేర్చి । నేర్పుగ
లిగేదచ్చటా । కలశ[illegible] । కాంతియిచ్చేదచ్చటా ।
తలపునిగి పరబ్రహ్మం । తత్వమందేవచ్చటా । [illegible] స
ర్వభా[illegible]లు । [illegible]వచ్చటా ॥గంగా॥ ముక్తికాంతానివాసించే।
[illegible]మచ్చటా । భక్తికలిగిలన్నయోగ్యులు । భజన జేసేద
చ్చ[illegible] । రక్తిగలిగిసహస్రార । రాజీవమచ్చటా । ముక్తిమీరగ
హంశేదాను । నోనరబలికినవచ్చటా ॥గంగాయమునాల్గూడి ఘ
నమైనసరస్వతీపొంగూచు ప్రవహించే పోడనుచ్చటరా॥

కళ్యాణీరాగం—ఆదితాళం

యేడుగిరులపై । మేడలోననొక చేడియుందిచూడు వోమన
సా । చేడియుందిచూడు । జోడుబాయకాహంసోహంబని । గూడు
ప్రణవమెపుడు॥ యేడుగిరుల॥ కోటిసూర్యచంద్రాంగ్నులకాంతులుదా
టిగ విలశిల్లూ । మేటిత్రికూటకవాటముదెరసితె । వేటునందెగల్గూ
॥యేడు॥ గంగసరస్వతి యెమునలుగూడిన । ఘనమేరువనొందూ । రం
గుగవిద్యుల్లేఖాజ్యోతి। రమణితో యెలిగుండూ యే॥డు॥ నాదుబిందు
కళనంటుకనచ్చట । పాదుకోసియుండూ । వేదాంతంబిదివేట్కతో
దెలసితె । వాదములుడిగుండూ ॥యేడు॥ నవచక్రంబుల కన్యలనిరత
ము । భవనములనునిండీ । భవహారమ్మైయది । భావ్యములేకాయవి
రళముగనుండూ ॥యేడు॥ ధరణిలో అన్నవధూతగురువులా । పర
[illegible]మ్మండనుచూ । పృథ్విలోహంశేనర । దానుష్టైనిలపరిపూ
ర్ణ మెగాంచూ ॥యేడుగిరులపైమెడలోన । నొకచేడియుందిచూడూ
వోమనసాచేడియుందిచూడూ । జోడుబాయకహంసోహంబని । గూ
డుప్రణవమెపుడు॥

కాంబోదిరాగం—అటతాళం

పల్లవి॥ కాయామేపంజరం। కంబ్రిహ్మంపక్షిరా ।అనుపల్లవి॥ శ్రీయూతుడెల్లిపోతే। కాయాము స్తదిరా ॥చరణములు॥ మాయాబ్రితుకే। నమ్మినుకాగాయమే మెుమెరుగవ్రూ। పాయరానిసంసారా। బద్ధుడైయ్యాముని గెనో। కోయలేకఖర్మభంనము। కోటివలెనూతిరిగెనో। వాయువెళ్లిపోతే దేహము। వట్టికట్టెని తెలియవ్రూ। కా॥ మురికికొంపలే నిజంబాని। ముందుగానక। మురిశేవ్రూ। నరములెముకలు। కసురుతిత్తులు। గలశియున్నదిగానవ్రూ। నరకకూపము। తరుణిపొందని। సరసమోహంబిడువవ్రూ। వరచిన్మయుంబై వెలుగుచుండె। పరమపదమేగానవ్రూ॥కా॥ పంచతత్వాములుగూడి। పంజరంబాయరా। అంచితముగాపృథివియవ్రూ। వాయువగ్నిగూడెరా। పంచవన్నెలరామచిలుక। పరగనెపమేజేశరా। వాంచకులకూ తెలియరాదు। వొక్కడేదేమూడురా॥కా॥ బొమ్మలాటాతీరునుండు। పొందునాయీజగమురా। నమ్మరాదుస్వప్నతుల్యము। నటనజంత్రికాదురా। తొమ్మిదిద్వారాలకొంప। తొండరెంతోజేసూరా। కుమ్మరానిసముముదీని। కుముదజోలిజేసురా॥కా॥ తల్లిదండ్రిలుయన్నదమ్ములు। యెల్లజగముకెల్లరా। వుల్లమలరగబంధుమిత్రులు। వొక్కరెంటారారారు। యిల్లువాకిలిధనముధాన్యము। అన్నిజడంబన్నరా। తెల్లడంబుజెందకపరతత్వమీవేకానరా ॥కా॥ ప్రాటికుండాచేయిజారి। వక్కలైనచందమూ। బూటకంబుమందమతులా। పొందుబాసియుండుమూ। పాటించియవ్వనంబు। పట్టినిలిపిపోవుమూ। నాటకుండన్నావఘాతి। నట్టికానావచ్చూనూ॥కా॥ చచ్చెవారినిజూచినీవు। సహురసంబెరుగవో। చచ్చిచావానట్టిదారి। సారమే మెుమెరుగవ్రూ। వచ్చిపొయ్యేదేదిలేక। వైపుదెలసియుండవ్రూ। మచ్చికలరగహుశేఖదాసూ। మహిమనిట్లు [illegible]నిమానా। కాయామేపంజరా। కంబ్రిహ్మంపక్షిరా। శ్రీయు

తుడెల్లిపోతే। కాయముత్త్వాదిరా॥

కళ్యాణిరాగం—ఆదితాళం

వేదశాస్త్రములువివరముదెలియక। సాధుజనులతోడా॥వాము నసా సాధుజనులతోడా॥ వాదభేదములవదరిన। దొరకదు వసుధ లోయికముక్తి ॥వే॥ నిర్విశేషనిరంజన। నిర్గుణనిర్మలపరిపూర్ణం। సర్వాతీతంసత్యమనంతం। సమరససజ్ఞానం। నిత్యాద్వైతంనిఖిలాధారం। నిర్లేపానందం। ప్రత్యగాత్మపరమాత్మాఖ్యం। భవహారకం బ్రహ్మం॥వేద॥ యెట్టిదేహసముష్టిశ్వరవని। దిష్టమనికనుగొనవె। అష్టదళంబులకావలదిట్టిని। నిష్ఠనిలిపినునావే॥వే॥ సర్వంఖల్విద బ్రహ్మంబనుచును। స్మృతులనువినలేదా। పూర్వులోహుశేషవరదాసునిపలుకులు। వొప్పుగవినరాదా॥వేదశాస్త్రముల వివరముదెలియక సాధుజనులతోడ॥

శ్రీహుసెన్ బ్రహ్మానందయోగి
ప్రణీతంబైన కృతులు
సమాప్తః

హరి ఓం.
శ్రీగురుభ్యోనమః.
అస్మద్గురుపరంపరస్తోత్రం॥

శ్లో॥ అస్మద్గురుసమారంభాం। సుకరాజాఋషిమధ్యమాం।
బృహద్వాశిష్టపర్యంతాం। వందేగురుపరంపరాం॥

అస్మద్గురుస్తోత్రం॥

శ్లో॥ మహమ్మదుశిలారుసత్పుత్రం।భాష్యతత్వార్థకోవిదం।
అన్నయార్యగురోశిష్యం। ఉసేనదాసుగురుంభజే॥

శ్లో॥ గురుబ్రహ్మం గురుర్విష్ణు। గురుదేవోమహేశ్వర।
గురుసాక్షాత్పరబ్రహ్మం। తస్మైశ్రీగురువేన్నమః॥

శ్లో॥ అన్నానధూతదివ్యశ్రీ। చరణాంబుజ షట్పదం।
హనుసేవాదాసస్య సంశిష్యం। నాగానందగురుం భజే॥

నాగానందంగారు చెప్పిన వేదాంతకీర్తనలు॥

పరమగురుస్తుతి స్తోత్రం॥

బిళహరిరాగం—అటతాళం॥

పల్లవి॥ మహారాజువలెయున్నాడూ। మాఅన్నానధూతానుజూడూ॥ అనుపల్లవి॥ మహారాజువలెమహా। వాఖ్యార్థములు దెలపి। మనపూర్ణముక్తినిచ్చి। మహాదేవదేవుడై ॥మహా॥ చరణములు॥ యేకాంతస్థలమందులో। యేకాంతకూటమైనవీధిలో। మువ్వేటికావాలె। ముక్తికాంతనుగూడి। మూడులోకములాకు। మూలాస్థమున్నాడు ॥మహా॥ నిత్యాద్వైతమైనాడూ। నీల జ్యోతిలో నిండియున్నాడు। నిత్యాద్వైతమై। నిఖిలాధారామై। సత్యజ్ఞానానంద। సర్వాపరిపూర్ణామై ॥మహా॥ ఆదికిమూలామైనాడూ। ఆనాదినుంటికొలువైనాడూ। ఆదికిమూలామై। అంతర్యాభావ్యుడై। ఆదీ అంత్యములేని। అనఘామతరామూడై ॥మహా॥ భక్తితోజ్ఞానామానందీ। నాపూర్ణకిపేరుబ్రాహ్మమనుండీ। ధరలోహనుసేవదాసు। ధన్యానీకృపవడసి। దేవాంగినంతే చేసిన నాగనందామూ॥ మహారాజువలెగూర్చున్నాడు। మాఅన్నానధూతానుజూడూ॥ ౧

దర్బారురాగం—అటతాళం

పల్లవి॥ పండూవింతజూడారమ్మా॥ దీనిభావాము దెలియరేమ్మా ॥అనుపల్లవి॥ పండూవింతయెంతో। బయలైయున్నాదీ। పాలూమాలినట్టిపశువ్రాలుమెసగరూ ॥పండు॥ చరణములు॥ సప్తానముదాటిలునిండీ। సర్వసాక్షిగా వెలుగూచూనుండీ। సాక్షిగా వెలుగుచూ। సారాముతోపండూ। సాధూలపరమైయున్నాదీపండూ ॥పండూ॥ సాధూలపరమైనపండూ। ఆరుపారాలపైగానేయుండూ। ఆరుపారాలెక్కేఅధికారికబ్బానూ। అహామెరుగనివట్టి। లోబూలక

ట్బాదూ ॥పం౧ఖ॥ మింటిమంటికినిండియున్నాదీ । అయిదుపొరలు గప్పకోనీయున్నాదీ । అయిదుపొరలుదీసీ । అన్నావధూతాగురు । ఆకాలితేకానుఆరాగించున్నారూ ।పంఖ॥ పంఖజాడలుదెలియకుం టి । హసుశేఖదాసూనిశేవించీగంటి । పంఖజాడబట్టి । పరములోజే రితీ । నాగానందస్వామినామామొదెలిపితీ ॥పంఖవింతజూడరంమ్మా దీనిభావామూదెలియారెకొమ్మా ॥౨॥

మధ్యమావతిరాగం—అటతాళం.

ఆదీశంకరిగౌరిఅంబికాగౌరీ । ఆదిమధ్యాంత । శూన్యంబైన గౌరీ ॥ఆ॥ నీలంపుజ్యోతిలో । నిలచున్నగౌరీ । ఫాలాభాగములోనా పల్కైనగౌరీ ॥ఆ॥ కుండాలిపైనాను । గురినిలిపెగౌరీ । యేడూమే డలమీదూవెలిగేటిగౌరీ ॥ఆ॥ మేరూశిఖరమునందూ । మెరిచేటిగౌ రీ । నిర్వికల్పగౌరీనిర్వాణిగౌరీ ॥ఆ॥ అన్నావధూతైన । గన్నాదెగౌరీ। దాసాహుశేఖదాసూవరిజూపిగౌరీ ॥ఆ॥ రావూరిపేటనివాశివైగౌరీ। నాగానందమునిపుడూ । నాదుకోగౌరీ ॥ ఆదిశంకరిగౌరీ । అంబికా గౌరి । ఆదిమధ్యాంతశూన్యంబైనగౌరీ ॥3॥

ఆరభిరాగం—ఆదితాళం.

పల్లవి॥ శ్రీగురుచరణాంబుజములెగతియని । చిత్తమూనిల చేదెన్నటికో ॥అనుపల్లవి॥ బాగుగపరమానందముజెందే । త్యాగై యుండేదెన్నటికో ॥శ్రీగురు॥ చరణములు॥ తొమ్మిదికంతల తోలు తిత్తిపై । భ్రమయుడిగుండేదెన్నటికో। బ్రంహ్మరంధ్రమున। బ్రంహ్మ కూటమున॥ భ్రమగలిగుండేదెన్నటికో ॥శ్రీగురు॥ యిడపింగళగని । సుషుమ్నాంతమున। ఝుడియకనుండేదెన్నటికో। అండపిండబ్రహ్మాం డముతానై । నిండుకనుండేదెన్నటికో ॥శ్రీగురు॥ నివారసూకం । కవాటమెత్తిసవారిజేశేదెన్నటికో । శివాశివాయని । శివోహామస్మిని। సిద్ధులజేరేదెన్నటికో ॥శ్రీగురు॥ అన్నావధూతను । వెన్నెలవెలు గున । కన్నులజూచేదెన్నటికో । మన్నుమిన్నుయొక సున్నజేసుకొని।

మహాప్రభువై యెయ్యెదెన్నటికో ॥శ్రీగురు॥ ధరలోరావురిపేటలో । నా గానందము నెరిగే దెన్నటికో । హరిహరబ్రహ్మల । యండ జేరుకొని। ఆవల జేరే దెన్నటికో ॥శ్రీగురుచరణాంబుజములెగతియని । చిత్తముని లచే దెన్నటికో ॥౪॥

కళ్యాణిరాగం—ఆదితాళం.

పల్లవి॥ యెందుకుయీకలిమాయకు । యీలాభ్రమ శేవే । నీవేలాదెలియావే॥ అనుపల్లవి। నీవేల దెలియవే । మనసా । యీల దెలియవే ॥ సందులేకయున్న బ్రహ్మ । సందిదెలియవే । యీ సందిదెలియలేనివారి । సరసమెుదలవే । నీవేలదెలియవే । నీవేల దెలియవే । మనసా । వేలదెలియవే ॥యెందుకు॥ కంటిమింటి రెంటి నడుమ । వంటుదెలియవే । యీవంటుదెలసి । కంటిపాపనంటికూడ వే । నీవేలదెలియవే । నీవేలదెలియవే । మనసా । వేలదెలియవే ॥ యెం॥ చూపులోనెచూడజగము । నూన్యమాయనే। రేపుమాపులేక యేక । రూపమాయెనే । నీవేలదెలియవే। నీవేలదెలియవే। మన సా। వేలదెలియవే ॥యెం॥ యెరుకబుట్టుచోట। వెరుకలీనమాయనే। మరుపులేకచూచెవాడె। లేకపోయెనే। నీవేలదెలియవే।నీవేలదెలియ వే॥ మనసాయీలదెలియవే ॥యెం॥ తానెతానె బ్రహ్మమైతే । దై వమేడనే ॥ తానెదైవమానెశ్రుతికిసాక్షియాయనే । నీవేలదెలియవే। నీవేలదెలియవే । మనసాయేలదెలియవే ॥యెం॥ ధారుణిలోహం సదాసుదారిదెలిపెనే । దారిదెలసినాగనందం ॥ ధన్యుడాయెనే। నీవేలదెలియవే। నీవేలదెలియవే। మనసాయీలదెలియవే। యందు కుయీకలిమాయకు। యీలాభ్రమ శేవే ॥౫॥

కాంభోజిరాగం—ఆదితాళం.

పల్లవి॥ యీలానీకిదిపొట్టి। మాయాలోకముజోలీ। చాలించు। చా లించురా ॥అనుపల్లవి॥ సతులాసుతులజూచీ। సంపత్కరముజూచీ। జా లిబొందెదవేలరా ॥యీలా॥ చరణములు॥ కాలాయముడునీపై । క

దచీవచ్చేటివేళా। కలిమీయుద్ధాము రాదురా। తనువ్రూవిడచిజీవితరలీ
పొయ్యేటివేళా। తనవారడ్డమువచ్చేరా ॥యా॥ పరిపూర్ణనిర్గుణా। బ్ర
హ్మమైనగురునీ। భావామూచేపట్టరా। భావాముచేపట్టీ ॥ పదియారు
బోగొట్టి। పాలాభాగముచేరెరా ॥యా॥ పాలాభాగముజేరి। లీలానం
దముజెందీ । వాలాలాడుచునుండరా । అన్నయ్యగురువుల । గన్నా
హుశేన్దాసు। కన్నాజగములేదురా ॥యా॥ ధరలో రావూరిపేట।
పురమందు వెలసినా। నాగానందముపలుకేరా। నాగానందముపల్కు
నాలాకించిమీరూ । నమ్మియుండితెచాలురా ॥యాలంసీకిదివొట్టి
మాయాలోకముజోలీ। చాలించు । చాలించురా ॥౬॥

శంకరాభరణరాగం—ఆదితాళం.

పల్లవి॥ వాదభేదమొదలెరా । వాంఛలెల్ల తొలిగెరా । సా
రమైనగురుని బోధ । స్వామికృపనుగల్గెరా । జంటస్వరమునంటిరా।
యేడింటిపైగనుంటిరా । పండువెన్నెలాలోజేరి । పరముజూచుచుం
టిరా ॥వాద॥ ముదిలిన్నిమునిగెరా। మూడుగుణములణిగెరా।ముం
దువెనుకలేనియేక । మూర్తిన్నట్టిగంటిరా ॥వాద॥ చూడచూడనీవె
రా । చూచెదేమిలేదురా । పట్టుదప్పకుండజూడ । పట్టపాగులాయ
రా ॥వాద॥ పట్టపాగులాయరా । పగలురెయ్యిబోయెరా । పదీనాల్గు
భువనమూలు । పరిపూర్ణమాయరా ॥వాద॥ యుగములెట్లుబోయె
రా । జగములెట్లుబోయెరా । యుగముజగములేనిచోట । నిదుర
జచ్చిపోయెరా ॥వాద॥ నిదురజచ్చిపోయెరా । నిర్వికల్పమాయెరా।
వరహుశేన్దాసుగురుడు । వక్కడేదిక్కాయరా ॥వాద॥ వక్కడె
దిక్కాయరా । నైపుదెలనుకుంటిరా । నాగనందమానెపేరు । నా
ల్గుదిక్కులాయెరా ॥వాదభేదమొదలెరా । వాంఛలెల్ల దొలగెరా।
సారమైనగురునిబోధ । స్వామికృపనుగంటిరా॥

కాంభోజిరాగం—అటతాళం॥

అనుదినమూగురుభజనా। యాత్మాలోనిలచేనాకింకేమింకే

మిా॥ అనుపల్లవి॥ నేనూనీవనెగుణమూ నిర్గుణమూయూ । నాకింకే మింకేమిా। అను॥ చరణములు॥ ఘటములన్నజూడ । యొకటిగాదో చేనాకింకేమింకేమిా । యాఘటములో నెగురూ । మఠమందూ జే రేనాకింకేమింకేమిా॥అను॥ అహంకారమనెగుణమూ । హతమాయె నయ్యానాకింకేమింకేమిా । ఓంఓంకారమనెగృహా । వైపూగాదోర కేనాకింకేమింకేమిా ॥అను॥ పప్తకోటిమంత్రా సారాముదోరికే । నాకింకేమింకేమిా । ప్రాప్తమాయనయ్యా । వరమార్థపదవి నాకిం కేమింకేమిా ॥అను॥ సంచితమనెఖర్మా । సమసిపోయె నాకింకేమిం కేమిా । పంచావన్నెలనదరి । వూలపానుపాయ। యింకేమింకేమిా॥ అను॥ వోరుగూతరుగు లేనీ । గురుకృపాదోరికే నాకింకేమింకేమిా। పరిపూర్ణమొకరీతీ । బైలూగాదోచేనాకింకేమింకేమిా ॥అను॥ తిన్నా గాభూ్రిమధ్యామందునాగాచీతీ । యింకేమింకేమిా। అన్నయార్యు లగూరు । సన్నిధిజేరితీ । యింకేమింకేమిా ॥అను॥ యోగాముతే పేటీ । బీగాముదోరకేనాకింకేమింకేమిా । నాగానందగూరూ। బో ధాకన్నలేదింకేమింకేమిా ॥అమదినమూగురుభజన యాత్మలోనిల చే నాకింకేమింకేమిా । నేనూనీవనెగుణము । నిర్గుణామాయా నా కింకేమింకేమిా॥ ౮

ఆరభిరాగం—ఆదితాళం॥

పల్లవి॥ బ్రాహ్మణులెవరో । శేవజేసెదను । బ్రహ్మకుమూ లము దెలుపరయా। అనుపల్లవి॥ సమ్మతిసద్గురు । ధర్మముచేకొని । నిమ్మతితో నేవేడెనయా ॥బ్రా॥ చరణములు॥ కందువపక్షుల రెంటి కి నడుమను । మింటికిమొగువై యున్నదయా । అందుయిందు। యం దనక యేకమై । నందులేక నేయున్నదయా ॥బ్రాం॥ పరాత్మయదియె పరంజ్యోతియై । వోరుగుతరుగు లేకున్నదయా । నిరాకారమై । నిర్వి కారమై నిలిచియేకమైయున్నదయా ॥బ్రాం॥ నరసురవరులకు । నడి నాళంబున । గురునాథుండైయున్నదయా । హరిహరబ్రంహల । కా

దిగురువే । జేపరఃబ్రింహ్మమై యున్నదయా ॥బ్రాం॥ మూలముకాలము । లేకనెయెప్పుడగాతముగానే యున్నదయా । మూలముదెలుపను । ముగ్గురుమూర్తుల । కలసిగాకనేయున్నదయా ॥బ్రాం। గురునకుగురువై । హారునకుపరమై । స్థిరకాలంబునయున్నదయా । మేరుశిఖరమున । మెరుపులుదాటుక। బైలులో బైలై యున్నదయా ॥బ్రాం॥ సన్నమదిద్దిన । తిన్నగజూచితే । యున్నతముగ తానున్నదయా । అన్నవధూతను । గన్నమహాత్ముల । కన్నులవెలుగై యున్నదయా ॥బ్రాం॥ దేవదేవదేవాంగికులజుడే । నాగనంరమైయున్నదయా । శివలేకగురుకరుణగలుగదని । దేవభావగురుతున్నదయా ॥బ్రాహ్మణులెవరో శివజేసెనను । బ్రింహాకుమూలముదెలుపరయా । సమ్మతిసద్గురుధర్మముచేకొనినిమ్మదితో నేవేడెనయా॥ ౯

కాఫిరాగం—ఆదితాళం.

పల్లవి॥ మురికిడొక్క కేటిమురుపురా ॥అనుపల్లవి॥ వోరోరిజీవముందువచ్చేగతులు దెలువురా ॥చరణములు॥ మురికిడొక్క కేటిమురుపు । ముందువచ్చేగతులుదెలువు । సతము లేని దేహములకు । చాలభ్రిమలుయాలమనకు ॥మురికి॥ బొమ్మలాటతీరుజగమురా । వోరోరిజీవా । బొమ్మవచ్చిబొమ్మబోమెర । బొమ్మలాటతీరుజగము । బొమ్మవచ్చిబొమ్మబోయె । వేషమాడినిలచిమారు । వేషమొచ్చియాడినట్లూ ॥మురికి॥ గుడ్డివానికద్దమేలరా । వోరోరిజీవా । గాడిదెలకునుగంధమేలరా। గుడ్డివానికద్దమేల। గాడిదెలకునుగంధమేల। చెప్పనములేకుక్కలాకు ॥ చెరుకురసముతీపుయాలా ॥మురికి॥ మొద్దులాకుమోక్షమేలరా। వోరోరిజీవా । బుద్ధిలేనిజ్ఞానమేలరా। మొద్దులాకుమోక్షమేల। బుద్ధిలేనిజ్ఞానమేల । చిత్తసుద్ధిలేనిపూజ । జేసియాలజేయుకేలా ॥మురికి॥ వరహాలుశేర్దాసుడంటరా। వోరోరిజీవ । వాంఛలెల్లవదలెనంటరా। వరహాలుశేర్దాసుడంట। వాంఛలెల్లవదలెనంట । వక్రరీతినుండెనంట । నాగనందమైనదంట ॥మురికిడొక్కకేటిమురుపురా॥ ౧౦॥

కమాచిరాగం—ఆదితాళం.

పల్లవి॥ సాంబాశివాయాయనా వే। నామసవినిమనసా। సాంబాశివాయాయనా వే ॥అనుపల్లవి॥ సాంబశివాయని। సద్గురుచరణాంబాయక అనుదినమూత్మలో మురువక ॥సాం॥ చరణములు॥ ఆమూమెట్రాదీ తాంబుర। తంతికి మూధారం। హంసానేబిరటాదిప్పమా। ఆరుమెట్లు। తంబురమీటుచుహరీ। అష్టదళముపై ఆసనమేసుక ॥సాం॥ నాదుబిందూనిగూఢుమూ। కళలోనిమ్కళవై। తానానేనిజమూ। తెలియుమూ। నాదుబిందుకళ। నంటుకచ్చట। పాదుకోనిపరమామృతముగోలుచు ॥సాం॥ దాసాదాసానీనేఁడుమా। హుశే దాసునిగని హరిదాసదాసానివేఁడుమూ। దాసదాసహరిదాసులకృపగని। నాగనందమనినరహరి జేరుక ॥సాంబాశివాయాయనా వె। నామసవినిమనసా సాంబాశివాయాయనా వే॥ ॥౧౧॥

శుద్ధకాంభోజి—ఆదితాళం.

పల్లవి॥ చూపులోచూపూజూడరా। సుస్థిరామతివై। చూపులోచూపూజూడరా ॥అనుపల్లవి॥ లోకవార్తలకూమరిగీ। గాధలూబడకనీవూ ॥చూపు॥ చరణములు॥ గంగయమునాలూగూడినా। సారస్వతినడుమా। లింగమున్నాదీచూడరా। లింగమెరుగానిదుర్జనా। సంగతీ। నెడాబాసీ ॥చూపు॥ సూర్యచంద్రులాళుకునా। సోపానామెక్కీ। సుందరున్నాదీచూడరా। సుందరిసొంపూజూచీ। సంచితమిడాగోసీ ॥చూపు॥ పంచవన్నెలూదాటుకా। పండూవెన్నెలా। బైలుపరుగూనా బాకగా। హాగుడేఅన్నావాధూతా। గుకునిగుర్తెరిగినీవూ॥ చూపు॥ వావభేదామూలిడువరా। వరహుశే దాసూ। వాక్యసారామూదెలియరా। వాక్యసారామూవడసీ। నాగనందమునుదెలసి॥ చూపులోచూపూజూడరా। సుస్థిరమతివై ॥౧౨॥

కళ్యాణిరాగం—అటతాళం.

పల్లవి॥ వూర్ధ్వపూర్ణం।అధోపూర్ణం।మధ్యపూర్ణమురా। మ

ధ్యపూర్ణంబైనబ్రహ్మం మహిమగనవలెరా ॥పూర్ణ॥ చీమలందున దోమలందున। శివుసమహి మేరా। శివుని మహిమ। గన్నవారెసిన్న లనుకోరా ॥పూర్ణ॥ యిందుగలడని। అందులేడని। చింతలేటికిరా। బ్రహ్మంబెందుజూచిన। బ్రహ్మమహిమే। పకమైనదిరా ॥పూర్ణ॥ యేకమైనదిగన్నవారికి। లోకమేడదిరా। యేకమెరుగని। నె(త్రివరు) కులోకమున్నదిరా ॥పూర్ణ॥ యేకమేయేకాకృతిం... వెలుగుచున్న దిరా। వెలుగులోపల। నెయ్యిరేఖలకమ్ములున్నదిరా ॥పూర్ణ॥ వెలుగుకవ్వల వెలుగుజేసితే। వేమిన్నదిరా। నేమకలా। అన్నా... ధూతను। మరచియుండకురా ॥పూర్ణ॥ ధరణురావ్రిశేటపూరిముగ। దైవభావమురా। హలుశేకదాసుడయతో। తెలిపదేనననాగనంద మురా। పూర్ణపూర్ణం। అధోపూర్ణం। మధ్యపూర్ణమురా। సుధ పూర్ణంబైనబ్రహ్మం। మహిమగనవలెరా ॥౧౩॥

కాఫిరాగం—అటతాళం

పల్లవి॥ నన్ను నేనుజూచినానుగా ॥అనుపల్లవి॥ గురురాయ కృపనూ।నన్ను నేనుజూచినానురా ॥చరణములు॥ నన్ను నేనుజూచినాను। చిన్నిపాపనంటూకోని। పగలురాత్రిలేకవేలిగె। పరిపూర్ణము లో నేనూ। నన్ను॥ నిద్రలో నెనిద్రదెలసితీ। నిర్మలమైనా పద వీ। కంటిలోనెగలసీగాంచితి। యెప్పుడూయే వేళాగురిలో। తప్ప కాగురు పాదపద్మము। మక్కువాతో పూజాజేసీ। మాయామరచీ ॥న న్ను॥ దినమునాకు లేకపోయెరా। అన్నావధూత। పరముదోవనాకుజూ పెరా। పరమదోవబాట్టుకోని। పాతకములుగాల్చిహలుశేక। దాసు నీ। శేవించిమొక్కి। నాగానందస్వామినంటి ॥నన్ను నేను జూచీ నానురా। గురురాయుకృపనూ నన్ను నేనుజూచినానురా॥ ౧౪

కాంభోజిరాగం—ఆదితాళం.

యెవ్వారోయీపరిపూర్ణంబును। యెరిగినఘనులెవరో ॥ ని త్యానందము జెందీవారు నిత్యూలయ్యేరే ॥నిత్యానందము జెందేవిధ

మూ । నేర్పికొనవలెనూ । నిత్యానందము జెందెదేర్పు । నివార నూకామే॥ నివారసూకమునందూనిన్నూ నిలువానియ్యాదే। నిలచి నిలచియుండెనిన్నూ । కలువాని య్యాదే॥ కలువాకుం చేమళ్ళీమళ్ళీ। కలచియుండావే । కలసియు ండె కనికర మొచ్చి । కలుపుకుంటాదే॥ కలుసుకోను । మళ్ళీఅక్కడకష్టమున్నాదే । నాలుగువేదములందు న । నాలుగుమహావాక్యంబులుశో। రుగ్వేదంబున । ప్రజ్ఞానం బ్రహ్మంబనికలచావే । యజుర్వేదమున । బ్రహ్మవివాహం । బనుచును జెందవే॥ సామవేదమున తత్వమసీ యని । తరిమికలుసుకోవే । అథర్వణవేదమునందునవాక్యం । అయమాత్మా । బ్రింహం॥ నాలుగువాక్యములెరుగనినరులూ ॥ నరహరినెరుగారే ॥నాలుగుతెలిసిన । ఘనులకుఅఖిలం । తానేఅయినాదే ॥ధారుణిలోపుల । అన్నయార్యులా । ధర్మంబిదియేనే । యీధర్మము దెలసిన ధన్యులకికనూ జన్మములేదాయే॥ కడపలో। మహాన్మదుశిలారు। సత్పుత్రుడే। ఖ్యాయన్నా। హాసేటదాసుని। కృపనేనాగనందమే। ధన్యుడాయన న్నా ॥యవ్వారో యీపరిపూర్ణం॥ ౧౫

కాంభోజిరాగం—అటతాళం.

పల్లవి॥ వెతలా దేహామునమ్మీతే । మనసానిన్ను । యముడూ దండన జేసునే॥ అనుపల్లవి॥ వెతలదేహాము సతము లేదని । హాటము జేసుక గురుని పాదము । మరువకను సేవించియుండు। యముడు మొక్కడదూరెమనసా ॥వెత॥ చరణములు॥ చెంచాలమతిని చెరించకూ। మనసానీవంచానబుద్ధి తలంచకూ॥ చిత్తచలనము లేక । షట్చక్రములు గడుపుక నడిమివాకిట । పంచవన్నెలపాన్పుమీద । పవళించియుండుమనసా ॥వెత॥ తీగమెరుపులుగాంచవే। మనసానీతిమిరామెల్లను బాపావే। తీగె మెరుపులుగాంచితిన్నగ । దివ్యతేజము । నంటిపెనగి । సోహమానవీధిలోనే । జొచ్చిఅమృతము గ్రోలుమనసా ।వెత॥ వివరామెల్లను తెల్పినట్టి। హాసేటదాసుదయతో దెల్పితిట్టి

తప్పులుంటే తప్పు వెలపెడి । ధాతలను సేవించనుంటి । తప్పులేని దితప్పులంటు । నాగానందము నొప్పకుంటి ॥ నెతేలా దేహము నమ్మితే। మనసానిన్ను । యమునుకుండన జేసునే॥ ౧౬.

కాంభోజిరాగం—ఆటతాళం.

పల్లవి॥ ఏడాజూచినగానీ। తోడుగాయకబ్రహ్మం। వ్యాపించియమటున్నాదే॥ అనుపల్లవి॥ మేనామేడలుదాటి। మూలాగుణములుమీటి । యిడాపింగళనాటి । కూటస్థుండలిమేటి ॥ఏడా॥ చరణములు॥ శంకాలేమియు లేక । వంకాలేమియుబోక । రంకులేమియులేకా । బొంకూలేమియుబోక ॥ఏడా॥ పిలచినపలుకాదూ । పలుచీనాకులకాదూ । కలకాలమెుగితే । కనులాకాయున్నాదే ॥ఏడా॥ చిన్నది యునుగాదూ । కన్యప్రాయము లేదూ । వన్నెలేమియులేదూ । వయసుప్రాయముకాదూ ॥ఏడా॥ వెన్నెలాకంటిది। అన్నపూర్ణావంటిదే। మొన్నో యుగములనుండీ । మిన్నగిరియున్నాదే ॥ఏడా॥ ధరలోపల శేషదాసూ । పరయోగమును దెలసీ । నాగానందముజన్మా । ఖిన్నాములెడబాసే॥ ఏడాజూచినగానీ । తోడుబాయక బ్రహ్మం । వ్యాపించియమటున్నాదే॥ ౧౭

శహానరాగం—అటతాళం.

పల్లవి॥ తత్వమసి। తత్వమసి। తత్వమసియనవే । తత్వమసియనుచునీ। దారిగనుగొనవే ॥తత్వమసి॥ అజ్ఞానము కొంగలాగరున్నారే । సుజ్ఞానమునబట్టి । సూత్రమునుగాంచే ॥తత్వ॥ పంచపర్ణలమేడపైకియక్కావే । మేడలోనున్నటి కాంతయున్నాదే ॥తత్వ॥ కాంతచుట్టూ ముగురుకావలున్నారే। మూడవస్థలు బెట్టి । ముంచుచున్నారే ॥తత్వ॥ మూడవస్థలుదాటి । ముక్తునవునీవే । ముక్తికాంతను అచటముద్దులాడావే ॥తత్వ। ముద్దులాడను కాంత ముఖముజూపాదే । గంగయమునలుమధ్యమూటబెట్టావే ॥తత్వ॥ మూటిపెట్టితె కాంత చూపుకందాదే । చూపులోనె చూపుస్థిరపరుచుకోవే ॥తత్వ॥

చూపులోనే నాపు స్థిరపరుచుకోవే । చూపులోనే కాంతశూన్యము య్యేనే ॥తత్వ॥ అంటుముట్టూ లేని । ఆపోజ్యోతిఅదియే । పరమపు రుషులగూడె । పతివ్రితానదియే ॥తత్వ॥ పరమపురుషులగూడె । పతి వ్రితానదియే । హంసనడిపించేటి అధికారినదియే ॥తత్వ॥ హంసన డిపించేటి। అధికారిఅదియే । మెరుకమరుపుల రెంటి నెరిగేటిదదియే ॥ తత్వ॥ మెరుకమరుపులరెంటి । నెరిగేటిదదియే ॥ ఏకరూపముగాను । వెలిగేటిదదియే ॥తత్వ॥ ఏకరూపముగాను । వెలిగేటిదదియే । బయ లులోనిర్భయులు బ్రహ్మంబునదియే ॥తత్వ॥ బయలులోనిర్భయులు । బ్రిహ్మంబునదియే । నరహరిశేషదాసుగురు । వాక్యంబుఅదియే ॥ తత్వ॥ నరహరిశేషదాసుగురు । వాక్యంబునదియే । నాగనందస్వామి। నామంబుఅదియే ॥తత్వమసి॥ తత్వమసి। తత్వమసియనవే। తత్వమసి యనుచునీ । దారిగనుగొనవే॥ ౧౮

కేదారిగౌళీరాగం—ఆదితాళం.

పల్లవి॥ యింతలోనెయింతఆయరా । సద్గురునిమహిమ। యిం తలోనేయింతఆయరా ॥అను॥పల్లవి॥ యింతలోనెయింతఆమె । చిం తలన్నిదొలగిపోయె। అంతరంగమూనఆది । అంత్యమేడలేకపోయె ॥యింత॥ ॥చరణములు॥ యేడుకొండలాకుపైనరా । ఆకోడెతాను యేకబుసల్ పెట్టుచుండెరా । యేడుకొండలాకుపైన । యేకబుసల్ పెట్టుచుండె॥ కోడెతానుపట్టుదొరకె। కొదవలన్నిదీరిపోయె ॥యింత॥ కోడెతానుకోరవిషమురా । అరక్షణములోనె ॥ కొండలాదుయెగసి పాకెరా । కోడెతానుకోరవిషము । కొండలారుయెగసిపాకె । ఖండ ఖండమేమిలే । కఖండమైవెలుగుచుండె ॥యింత॥ చూడచూడచో ద్యమాయెరా । అన్నావధూత । సోహమానెభావమాయెరా। చూ డచూడచోద్యమాయె । సోహమానేభావమాయె । దాసపోషకూ డేహరిశేష। దాసుడేఆనందమాయె ॥యింత॥ పగలురేయిలేకపోయె రా । అబ్రిహ్మమహిమ । పగలుపట్టపగలుఆయరా। పగలురెయ్యిలే

కపోయె । పగలుపట్టపగలుఆయె । నాదబిందుకళలపైన । నాగనం
దగురుడుఆయె ॥ యింతలోనెయెంతఆయరా ॥ సద్గురునిమహిమ ।
యింతలోనెయంతఆయరా॥ ౧౯

జంఝూటిరాగం—ఆదితాళం.

ఏటికెయీయిలను భ్రమలు । విడుమజాలరే॥ చలనకళలభ్రమ
గ్నిజూచి । చెడినచందమే ॥ఏటికె॥ నాదభేదములకుమూడు । లోగ
సియుండురే । వాదముడిగి మోక్షముం । వెన్నదెలియరే ॥ఏటికె॥
జోడుగుండ్లనడుమచిత్రి । పైనయున్నదే । పైనలోననాగకన్య । స
రసమెరుగరే ॥ఏటికె॥ సరసమెరిగెసాధులకు । సారమున్నదే । సా
రమున్నచోటులోనె । స్వర్గమున్నదే ॥ఏటికె॥ స్వర్గమూన సెందియు
న్న । స్వాములెవ్వరే । స్వామిఅన్నవమాశగురుడె । వేరెమెవ్వరే॥
ఏటికె॥ వసుధలోపూశేషదాసు । వారిభక్తుడే॥ నాగనందవాక్యమూ
లు । నాలకింపరే॥ ఏటికెయీ యిలనుభ్రమలు । విడవజాలరే॥ ౨౦

కాఫిరాగం—ఆదితాళం.

పల్లవి॥ గురూపదేశంబై వపిమ్మట । గుణముమంచిదైయుం
డవలెర॥ అనుపల్లవి॥ గుణముదెలియనీ । గుడ్డికుక్కలకు । గురూప
దేశంబెందుకయా ॥గురూ॥ చరణములు॥ సాధులదర్శనమైనపిమ్మట ।
సాపుగధరబడి మొక్కవలెర । సాము నెరుగనీ । సంతగాడిదెలకు।
సమరసభావం బెందుకయా ॥గురు॥ సాంఖ్యతారక మనస్కముమూ
డూ । సాలుదెలుసుకొని యుండవలెర । సాలుదెలియకనె । సత్పు
రుషులమని । చాలుచుదిరిగెరు ॥ పశువులై ॥గురూ॥ పట్టుగ పెద్దల
భావముదెలసి । పరవశులై తానుండవలెర । భావముదెలియక పది
రేవారెవు । బారెగోత్రులై చెడుదురయా ॥గురూ॥ నేటగుకాటుకప
క్షులనడుమను । కూటంబై మరిగుండవలెర । కూటములో అన్నా
వధూతగురు । స్వాములసన్నిధి జేరవలెర ॥గురూ॥ వాసిగపూశేష
దాసునినిర్మల । వాక్యంబిదిగో తెలియవలెర । నాగనందమని। నర

హారిచెప్పను। నాత్మలోమరువక యుండవలెరా ॥గురూపదేశం శైష
పిమ్మటా । గుణముమంచిదై । యుండవలెరా । గుణముదెలియనీ ।
గుడ్డికుక్కలకు గురూపదేశంబెందుకయా॥ ౨౧

కాంభోజిరాగం—ఆదితాళం.

పల్లవి॥ ఇప్పుడు దలచెదవా । గురునీ । అప్పుడు దలచెదవా॥
అనుపల్లవి॥ యిప్పుడు దలచితే । తిప్పలులేవూ । నిప్పులయేట్లో ।
తెప్పలుదేలే । ఇప్పుడు దలచెదవా । గురునీ । యిప్పుడు దలచెదవా॥
చరణములు॥ చెప్పేవమా టేమోనీకూ । చెవునేపట్టదుగా । చెప్పే
మాటలు చెవునేపెట్టవు । చెప్పలుకొట్టితే । కుక్కచెవతవు॥ఇప్పు॥
పెద్దలనవతలకూ । భవవా బుద్ధులుచెప్పేవా । పెద్దలనవతకు బు
ద్ధులుచెప్పే। యుద్ధాలపేగులు గిద్దలరా ॥ఇప్పు॥ నీతులుచెప్పేరవా।
భవవామాతనుదిట్టేవా । నీతులుజెప్పుచు । మాతనుదిట్టుచు ।
కూతలుపెట్టుచు । కోతులకొడుకా ॥ఇప్పుడు॥ కాయమునమ్మకురా।
భవవా ప్రాయము నమ్మకురా । కాయమునమ్మీ । ప్రాయమున
మ్మీ । కాలునిదెబ్బకు । తడబడిచచ్చెవు ॥ఇప్పుడు॥ నాగానందము
రా । జెప్పిన యోగానందమురా । నాగానందముజెప్పినయోగము
నమ్మినవారికి పరమేభోగము । ఇప్పుడుదలచేవా । గురునీ । అప్పుడు
దలచెదవా॥ ౨౨

బేగడరాగం—అటతాళం.

పల్లవి॥ యంతోవింతైయున్నాదీ । పరిపూర్ణామూ । యెం
తోబయలైయున్నాదీ॥ అనుపల్లవి॥ యెంతోవింతనీనేనూ । యేమూ
నిదెలుపూమూ । సంతాతా యొకరీతి । సాక్షీగాయున్నాదీ॥ యెం
తో॥ చరణములు॥ నాపూకూలోగానేనన్నాదీ । ఆనోజ్యోతూలా
గానేయున్నాదీ । రేపూమాపనకుండా। దీపామూలేకుండా।చూ
పూపనకుండా । చోద్యామైయున్నాదీ॥ యంతో। పట్టూకూడా
నానోయన్నాదీ । దానిగుట్టుదెలియుట । కష్టమన్నాదీ । వట్టీమా

టలచేతా । పట్టుబడెసన్నాదీ । నిట్టిగాగురుచేతా। గాచుండుచున్నాదీ ॥యంతో॥ యేకాకోటులుపైగాయున్నాదీ । తానూ మొదటికారణమైయున్నాదీ । మాయామాయెరుగలదాటి । ముక్తివాకిట సూటి । జాడాదెలియనివారి । కేడాలేదన్నాది ॥యంతో॥ వాసుదేవునివాక్యవిధానన్నాదీ । హరిశ్రీదాసునితోడుగాయున్నాదీ । వాసుదేవునిభక్తి । వదలానీవారికే । మోసామూలేకాపేవున్నాదీ ॥యంతో॥ అందామూలేకాసేయున్నాదీ । చూడా సుందరాత్మ వెలుగుచున్నాదీ । వందానామునుగ నాగానందామునెప్పేవ । వరరాజయోగీనేనన్నాదీ॥ ఎంతోవింతైయున్నాదీ । పరిపూర్ణామూ । నెంతోబయలై యున్నాదీ। ౭౩

కల్యాణిరాగం—అటతాళం॥

పల్లవి॥ యింతమోహామేలానే । ఓమనసానీవిజిగిచచ్చేవదెందూకే॥ అనుపల్లవి॥ వింతలింతలు చేసినీవూ । చింతలూ నొందెదవు మనసా । చింతలణచీ చిన్మయూనీ। చెంతనే జేరుండుమనసా ।యింత॥ చరణములు॥ చుట్టాపక్కములుందారూ । ధనములుయుంటే । జూచీసంతోషించేరూ । ధనముపస్త్రము లేక । దారిద్ర్యములుజెందడినేళలోబహు । చుట్టపక్కముచూచిననీ । చూడకనగిదని గేలిజేతురూ॥ యింత॥ కోటిద్రవ్యముకూడినా । మనవానీ కోటికాలిగాదేమ । కాలములు కడతేరినప్పుడు । కాలునీదూతాలువొచ్చి । కొంచుకొనిపొయ్యేటివేళలా । కోటిద్రవ్యము వెంటరాదే ॥యింత॥ మూడారువాకిళ్లుమూసీ । మనసా । ముక్తిద్వారమునందూనిలచీ । మూడుమూలలప్రైదెరచి । మూలమైనాఆపాజ్యోతిలో । పకమైకలసుండెసుఖమూ । యెప్పటికిదెలశేవె మనసా ॥యింత॥ అందామైనహాసైగురునీ। మనసా। అనుదినమూనుగునాకారుండు। కోపతాపము చేశనీవు। గోడుజెందీయుండబోకూ। నాగనందస్వామిమాటలు। నమ్మియుండేచాలునీకూ॥ యింతా మోహామేలానే। ఓమనసా॥ ౭౪

జాలికాంభోజిరాగం—అటతాళం॥

కనుగొంటి కనుగొంటినే । బూటకదేహం । కల్లానీ మేల్ కొంటినే॥ యేకూకోటలపైనానూ । మేడలోనాకా, చేదేను కనుగొంటినే॥ చేదేన్నిహమును జేసితి । సఖ్యముగానీ । పండూవెన్నెలజూచితి॥ పండూవెన్నెలలో పాలా । ఆసనమేసీ । బైలూపాకనేర్చితి॥ బైలూపాకనేర్చితి । భక్తిముగానూ । పరశివునీ శేవించితి॥ పరశివుని శేవించితి । అన్నవధూతా । పాదాబ్జములు జేరితి॥ వాదాభేదములుడిగినా । హలుశేర్ దానూ వాక్యమూబలికించేనా॥ కాళహస్తీపురమందునా । నాగనందం కైవల్యపదవినొందే॥ కనుగొంటికనుగొంటినే । బూటకదేహం । కల్లానీ మేల్ కొంటినే॥ ౨౫

యెరుకులకాంభోజిరాగం—అటతాళం॥

పల్లవి॥ దరిజూపికడతేర్చె । దాతఅన్నవధూత । దైవమని వేడితిని గురుడా॥ అనుపల్లవి॥ ధరణిలోపలనాకు । దిక్కుయెవ్వరు లేరు। ధాతవేనీనంటిగురుడా॥దరి॥ చరణములు॥ జగములనునిర్మించె । జగదీశ్వరానీవూ । చేరదీసుకొనన్ను గురుడా । యెరుక మరుపులు రెండు । నేతావుబుట్టినో। ఆతావునేజేర్చుగురుడా॥ దరి॥ పగలురాత్రినేను । పాలభాగమునందూ । పవ్వళించుంటినేగురుడా । చెక్కిదిరిగెనుభూమి । చక్రింబులోపలా । నిలువలేకుంటినీగురుడా॥దరి॥ యోమతీతంబైన । పరిపూర్ణమునుజూచి భయముదోచెనునాకుగురుడా॥ భయములెల్లనుబాపి । పరిపూర్ణములోనన్ను । పదిలముగజేర్చరా గురుడా ॥దరి॥ గాళ్ళుదేముల్లని । నమ్మినమ్మకహలుశేర్ । దానునే నమ్మంటిగురుడా । నాగనందముచాల నమ్మియున్నాడనీ । నిలచికలచినుకోగురుడా॥ దరిజూపికడతేర్చె ధాతఅన్నవధూత । దైవమని వేడితిని గురుడా॥ ౨౬

కాంభోజిరాగం—అటతాళం.

పల్లవి॥మనసాహో మనసా ।హో మనసా।ఘనదేవగురుడుండే చో-

